RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 11 మంగళవారం సంపుటి : 29 సంచిక : 59



2లో

## యువత పోరు తో కూటమి కి వణుకు పుట్టాలి

- యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన వైకాపా జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి

# కూటమి కూసాలు కదలాలి..

## విద్యార్థులకు మేలు జరగాలి..!

- మార్చి 12న జరగబోవు యువత పోరును జయప్రదం చేయండి
- నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(మార్చి10):

కూటమి ప్రభుత్వ కూసాలు కదిలే రీతిలో యువత పోరును జయప్రదం చేయాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల్ని చెల్లించకుండా విద్యార్థులను చదువుకు దూరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు కట్టి పెట్టాలని ఆయన హెచ్చరించారు.లేదంటే విద్యార్థులు తిరగబడడం 2లో

# సూపర్ సిక్స్ పేరు తో ప్రజలను వంచించిన కూటమి ప్రభుత్వం

- ఈనెల 12 న యువత కోసం పోరు బాట
- యువత పోరు పోస్టర్ ఆవిష్కరించిన వైసీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు



8లో

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 10):

సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను వంచించిందని వైకాపానియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ధ్వజమెత్తారు. స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం

# కూటమి ప్రభుత్వం కాదు మోస ప్రభుత్వం



- రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్నిన్యూస్,
యర్రగొండపాలెం(మార్చి10):

అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టాం ఇక మాకు రాష్ట్ర ప్రజలతో పనిలేదు మరో ఐదేళ్లపాటు మమ్మల్ని ఎవరు ఏమి చేయలేదు అన్న రీతిలోనే కూటమి ప్రభుత్వం అలాగే గాని హామీలు ఇచ్చి యధావిధిగా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఇది కూటమి ప్రభుత్వం కాదని మోస ప్రభుత్వం అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం యువత పోరు గోడ పత్రికను ఆవిష్కరించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా మూడుముక్కల మూడుపార్టీల ప్రభుత్వంఅధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్ర ప్రజల సైతం ఇటువంటి ప్రభుత్వాన్ని తామెందుకు ఎన్నుకున్నామా అంటూ కేవలం 9 నెలల కాలంలోనే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో జగనన్న ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారుల చెంతకు చేరేదని కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చివరకు ముఖ్యమంత్రి సైతం కేవలం తమ పార్టీకి చెందిన వారికి 2లో

## యువత పోరు తో కూటమి కి వణుకు పుట్టాలి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి10): ఈనెల 12 న ఒంగోలు లో నిర్లహించే యువత పోరు కార్యక్రమం జయప్రదం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. వైసీపీ జిల్లా పార్టీ ఆఫీస్ లో సోమవారం యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ చేసిన తర్వాత నిర్వహించిన ప్రెస్ మీట్ లో డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమం తో కూటమి ప్రభుత్వం కు వణుకు పుట్టాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను ధగా చేయడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. ఆవిష్కరణ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి,మాజీ ఎమ్మెల్యే అదేన్న,బత్తుల బ్రహ్మానంద రెడ్డి,కుప్పం ప్రసాద్, కె.వి.రమణా రెడ్డి,పి డి సి సి బ్యాంక్ మాజీ ఛైర్మెన్ బన్నీ,జిల్లా యూత్ అధ్యక్షులు గొంగటి శ్రీకాంత్ ,జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షులు రవీంద్రారెడ్డి లు పాల్గొన్నారు.

## కూటమి కూసాలు కదలాలి..

మొదటి పేజి తరువాయి

ద్వారా తలెత్తే పరిణామాలకుప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాగార్జున రెడ్డి స్పష్టం చేశారు.ఈనెల 12వ తేదీన వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యువత పోరును కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం గిద్దలూరు లోని వైసీపీ కార్యాలయంలో నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నేతల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ ఆలస్యం చేయడం వల్ల వారు చదువులు ఆపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని పర్యవసానం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు.పిల్లల ఫీజులకు అవసరమైనంత డబ్బులు లేక తల్లిదండ్రులు అప్పులు చేయడం జరుగుతోందని ఆయన ఆరోపించారు.ఇది మంచి పరిణామం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.2018-19లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బకాయి పెట్టి పోయిన రూ. 1,800 కోట్ల రూపాయలను వైసీపీ ప్రభుత్వమే చెల్లించిన వాస్తవాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అదే విధంగా 2023-24 లో ఎన్నికల కోడ్ కారణంగా ఏర్పడిన బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం పక్కకు తప్పుకోవడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు.ఆ బకాయిలతో కలిపి, ఇప్పటి వరకు రూ. 3,900 కోట్ల రూపాయలను ప్రభుత్వంచెల్లించాల్సి ఉందని ఆయన వివరించారు.లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంలో ఇంకా జాప్యం చేయకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇదే విషయమై మార్చి 12వ తేదీన ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం నందు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి యువత పోరును జయప్రదం చేయాలని నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం కాదు మోస ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

మాత్రమే పనులు చేయాలంటూ క్రింది స్థాయి ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేయడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ముఖ్యమంత్రి స్థాయిలో ఏ నాయకుడు సైతం ఇటువంటి కామెంట్లు అన్నారని కేవలం తమ పార్టీలకు చెందిన వారికి మాత్రమే పనులు చేయాలంటూ ఆదేశాలు జారీ చేయడం నియంతృత్వ పాలనకు అద్దం పడుతుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటే ప్రశ్నించేనాయకుడు తన ప్రశ్నలను మర్చిపోతే ప్రశ్నించే నాయకుడు ద్వారా అధికారం చేపట్టిన ఆయన మాత్రం రాష్ట్రంలో అడ్డగోలు పాలన కొనసాగిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ఏ ఒక్క హామీనైనా సక్రమంగా నెరవేర్చారా అంటూ ఆయన ప్రశ్నించారు. ఒకవైపు వైయస్ జగన్ కు బలముందని సోషల్ మీడియాలో వైఎస్ఆర్సిపి శ్రేణులు చాలా బలంగా ఉంటారని చెబుతూనే తప్పుల మీద తప్పులు చేస్తూ ఆనతి కాలంలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయారన్నారు. 26 పైచిలుకు హామీలను ఎన్నికల సమయంలో నేరవేరుస్తామంటూ అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీనైనా సక్రమంగా అమలు చేశారా అంటూ అని ప్రశ్నించారు. పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని చెబుతూనే మరోవైపు గతంలో అవకతవకలు జరిగాయి అంటూ పెన్షన్లను తొలగించి వృద్ధులు వికలాంగుల ఉసురు పోసుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అంటూ ఆయన విమర్శించారు. గతంలో తప్పులు జరిగాయి అంటే ఉద్యోగులు తప్పు చేసినట్లుగా తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఉద్యోగులపై నెట్టడం సరికాదన్నారు... గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పెన్షన్లలో అవినీతి జరుగుతుందని ఎందుకు తెలియజేయలేదు అంటూ ఆయన విమర్శించారు.అంటే ఇచ్చిన హామీలను అమలు చేయడానికి చేతకాక ఇలా పెన్షన్లను తొలగించి కేవలం 9నెలల కాలంలోనే ప్రజల నుండి విమర్శలు ఎదుర్కొనే పరిస్థితి. సమస్యలపై ప్రశ్నిస్తే వారిపై పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులుపెట్టి ఇబ్బందులు పెట్టడం రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని నడుపుతూ నియంతృత్వ పాలనకు తెర తీసిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు.మీరు కేసులు పెడితే జగనన్న అభిమానులుగా ఉన్న ఐదు కోట్ల మంది పైచిలుకు ప్రజలంతా జైలుకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉంటారని జైళ్ళు కూడా చాలవని ఈ సందర్భంగాఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా మీరు సక్రమంగా అమలు చేశారా అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ కూటమి ప్రభుత్వ పనితీరువలన ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యమైన కారణంగా విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని మీరు చేస్తున్న పనుల వలన సామాన్య మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. గతంలో మీరు చేసిన అప్పులను సైతం సుమారు 1800 కోట్ల రూపాయలను జగనన్న ప్రభుత్వం అందజేసిన విషయాన్ని మరిచినట్లు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే 2023 ఎన్నికల సమయంలో ఏర్పడిన బకాయిలను చెల్లించవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉంటుందని కానీ తమకేమీ సంబంధం లేదన్న రీతిలో ప్రవర్తించడం విద్యార్థుల జీవితాలతో ఆటలాడటం దారుణమన్నారు. వెంటనే స్కాలర్షిప్ రూపేన ఉన్న మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు స్కాలర్షిప్ లపైన ఉందన్న విషయాన్ని మరువ వద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల 12న జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం వద్ద యువత పోరుపై ప్రత్యక్ష పోరాటం చేస్తున్నట్లు విద్యార్థులు వారితల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన హక్కులను కాపాడుకుందాం అంటూ ఆయన పిలుపునిచ్చారు.. అనంతరం యువత పోరు గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు ఉడుముల శ్రీనివాస్ రెడ్డి,మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి,నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సయ్యద్ జబీబుల్లా, షేక్ వలి లతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు ఐదు మండలాలసర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.







## శ్రీ వేద ఆయుర్వేద, పంచకర్మ హాస్పిటల్ ను ప్రారంభించిన డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి10):పట్టణంలోని తూర్పు వీధిలో గల సాధన జూనియర్ కళాశాల ఎదురుగా సివిల్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి శైలజ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వేద ఆయుర్వేద అండ్ పంచకర్మ హాస్పిటల్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం జనరల్ సెక్రటరీ, శ్రీశైలం దేవస్థానం మాజి ట్రస్ట్ బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయుర్వేద వైద్యం అందుకునే వారు ఎంతో దూరం వెళ్ళనవసరం లేకుండా మార్కాపురం, పరిసర ప్రాంత ప్రజలకు మంచి సదవకాశంగా ఉందని, ఈ ఆయుర్వేద వైద్యశాల దినదినాభివృద్ధి చెందాలని డాక్టర్ కనకదుర్గ ఆకాంక్షించారు. నూతనంగా ఆయుర్వేద హాస్పిటల్ ను ప్రారంభించిన సివిల్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి శైలజారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మానం వెంకటరెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేపి నాగార్జున రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(మార్చి10): మాజీ ఎంపీపీ, వైసీపీ నాయకులు మానం వెంకటరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి సోమవారం గిద్దలూరు టౌన్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.వైద్యులు సూచించిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కే పి వెంట పలువురు గిద్దలూరు టౌన్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాయచోటి అర్బన్ ఏఎస్ఐ ని విధుల నుండి తొలగించాలి



- ఏకపక్షంగా అరెస్ట్ చేసిన హిందువులను విడుదల చేయాలి
- రాయచోటి ఘనటకు నిరసనగా వి.హెచ్.పి నిరసన
- కలెక్టర్ ద్వారా సియం కు వినతి పత్రం సమర్పణ.
- ఛలో రాయచోటి కి వెనుకాడం

అగ్నిన్యూస్,ఒంగోలు(మార్చి10): రాయచోటి అర్బన్ ఏఎస్ఐ ని విధుల నుంచి తప్పించాలని రాయచోటిలో హిందువులపై అక్రమ కేసులు బనాయించిన ఏ ఎస్ ఐ పోలీస్ శాఖకు కళంకమని, హిందూవుల ఐక్యత వర్ధిల్లాలి, వీరభద్రస్వామి ఊరేగింపు పై దాడి చేసిన అన్యమతస్తులను అరెస్ట్ చేయాలని నినాదాలు చేస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యములో ప్రకాశంజిల్లా ఒంగోలులో కలెక్టర్ కార్యాలయము ప్రకాశం భవనం ధర్నాస్థలి వద్ద వందలాదిమంది హిందువులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ బాధ్యులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ద్వారా వినతిపత్రం సమర్పించారు. జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ద్వారా హిందూ చైతన్య వేదిక వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వి.హెచ్.పి జిల్లా కార్యదర్శి ఈమని బలరాం మాట్లాడుతూ ఈనెల రాయచోటి లో వీరభద్ర స్వామి వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆ కార్యక్రమంలో భాగంగా స్వామివారిని మేళ తాళాలతో బాజా బజంత్రీలతో ఊరేగింపుగా నగరోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా దారిలో నూతనంగా నిర్మించిన ఒక మసీద్ వద్దనుండి వందల సంఖ్యలో వచ్చిన ముస్లిం యువత బాజా బజంత్రీలు ఆపాలని, సన్నాయి మేళాలు ఆపాలని గొడవకు దిగారని, పోలీసుల రాకతో, వారి సూచన మేరకు మేళతాళాలను ఆపి స్వామి వారి ఊరేగింపు నిర్వహించి అదేదారిలో తిరుగుప్రయాణం అవగా అదే మసీదు నుండి రాళ్లు, చెప్పులు, మంచినీటి బాటిళ్లను విసిరి మరల గొడవకు దిగారని, వచ్చిన ఏఎస్ఐ ఏకపక్షంగా అవతల వారిని సంతుష్టి పరచేల హిందువులపై కేసులు పెట్టి అరెస్టు చేయడం జరిగిందని అంతేగాక ఎఫ్ఐఆర్ కాపీలో తన గొంతు పై కాలువేసి హత్యాయత్నం చేయాలని చూశారన్న అభియోగాన్ని నమోదు చేయడం చూస్తే హిందువులను అణచి వేయాలన్నా ధోరణి ప్రస్ఫుటమవుతుందని అంతేకాకుండా వీరభద్ర స్వామి కార్యక్రమంలో జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేయడం వారిని రెచ్చగొట్టారని తెలపడం క్షంతవ్యం కాదని, మాకు అవతారాలు ఎన్ని అయినా భగవంతుడు ఒక్కడేనని ఎక్కడైనా జై శ్రీరామ్ నినాదాలు చేస్తామని, జై శ్రీరామ్ అనడం తప్పు ఎలా అవుతుందని కనుక ఇలాంటి ఏఎస్ఐ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉంటం డిపార్ట్మెంట్ కే కళంకమని వెంటనే తనను విధుల నుండి తప్పించి అరెస్టు చేయబడ్డ హిందువులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేనిచో రానున్న వారంలోపు రాష్ట్రవ్యాప్తంగా ఛలో రాయచోటి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లిఖార్జునరావు, విభాగ్ విశేష సంపర్క ప్రముఖు ఇనమనమెళ్లూరి సీతారామయ్య, త్రిపుర భైరవానంద స్వామి, పసుమర్తి వెంకటేశ్వర్లు, సాధు శ్రీనివాస్ గుప్తా, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, పబ్బిశెట్టి హరిబాబు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శివాజీ, సింగోతు ఏడుకోండలు, వెంకటేశ్వర రెడ్డి, విభాగ్ ప్రచారఖ్ చంద్రశేఖర్, మనోజ్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసరావు, నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, పివి కృష్ణారెడ్డి, బొద్దులూరి ఆంజనేయులు, బి విజయ రావు, తీగల సత్యవతి, తానికొండ సురేష్, ధనిశెట్టి రాము నాయుడు, విహెచ్పి జిల్లా ప్రచార ప్రముఖ రాధా రమణ గుప్తా జంధ్యం, హిందూ చైతన్య వేదిక ప్రకాశం జిల్లా సహ కన్వీనర్ దగ్గుమాటి వెంకారెడ్డి, గొలిమి వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు పలుకుతూ నిరసన వ్యక్తం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రజల మన్ననలను పొందుతున్న కూటమి ప్రభుత్వం....



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి10): రాష్ట్ర ప్రజల మన్ననలను కూటమి ప్రభుత్వం పొందిందని తెదేపా నాయకులు భోగోలు వెంకటసుబ్బారెడ్డి అన్నారు.పుల్లలచెరువు మండలం రెంటపల్లి గ్రామం లో ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు బోగోలు సుబ్బారెడ్డి నాయకత్వం లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్డు లు ప్రతిఒక్కరికి అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను ఒకవైపు వెతుకుతూనే మరోవైపు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇటువంటి ప్రభుత్వము చిరకాలం ఉండాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. అనంతరం గ్రామంలో సభ్యత్వ ప్రార్ధన చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్న అన్నా



అగ్నిన్యూస్,కోమరోలు(మార్చి10): మండలంలోని ఇడమకల్లు గ్రామంలో శ్రీశ్రీశ్రీ కల్యాణరామ, శ్రీశ్రీశ్రీ పట్టాభిరామస్వామి ఆలయ జీర్ణోద్ధరణ ధ్వజ శిఖరకలశ,విగ్రహప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో సోమవారం గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# కాటమరాజు తిరుణాళ్ళ కు భారీ గా తరలి వెళ్దాం

### - భోజన శాల నిర్మాణానికి సహకరిద్దాం



అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 10):ఈనెల 29వ తేదీన శ్రీశ్రీ వేణూతల కాటంరాజు- గంగాభవాని తిరుణాళ్ళ మహోత్సవము (ఉగాదికి ముందు రోజున) గిద్దలూరు నియోజకవర్గంలోని యాదవ పెద్దలకు, కాటంరాజు సేవాసమితి, యాదవ యువత, భక్తులు పాల్గొనాలని కాటమరాజు దేవస్థాన చెర్మన్ వెంకటరాజు తెలిపారు. ప్రతి గ్రామంలోని కాటంరాజు భక్తులకు ఈ సమాచారాన్ని చేరవేసి అధిక సంఖ్యలో దేవస్థానానికి వచ్చి దర్శించుకోవాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవస్థానానికి వచ్చే భక్తులందరికీ త్రాగునీరు, దర్శనము, భోజన కార్యక్రమము, వాహన పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసే క్రమంలో మీరందరూ కూడా సేవా భావంతో సహకారం అందించాలని కోరారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భోజన శాల నిర్మాణానికి సహకరించాలని, కృతజ్ఞతలు వస్తురూపేనా, ఆర్థిక రూపేనా సహాయం చేయాలని తెలియజేశారు. ఇప్పటివరకు ఆర్థికంగా,వస్తురూపేనా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిరంతరం కృషి చేస్తున్నటువంటి గోసు సుబ్బారావుకి, గుమ్మ బాలనాగయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ భోజనశాలను త్వరగా పూర్తిచేసి తిరునాళ్ల మహోత్సవానికి అందించాలనే కృత నిశ్చయముతో కాటంరాజు కమిటీ సభ్యులుఅహర్నిశలు కృషి చేస్తున్నారు.అందువలన మీరందరూ మీ శక్తి మేరకు సహకరించాలన్నారు.ఇందులో భాగంగానే ఆదివారం స్లాబ్ వేయడం జరుగుతుందని అందుబాటులో ఉన్నటువంటి కమిటీ సభ్యులు, యాదవ పెద్దలు, ఆచార గ్రామ పెద్దలు, పూజారులు హాజరు కావాలని కోరారు.

# శభాష్.. గూడూరి..!!

- గంటల వ్యవధి నీటి సమస్య కు పరిష్కారం
- నీలాంటి నాయకుడే కావాలంటూ నెటిజన్ల ప్రశంసలు..!





అగ్నిన్యూస్,పెద్దారవీడు(మార్చి10): ఎంతటి కష్టమొచ్చినా ప్రతిఒక్కరికీ తానున్నాననే భరోసా ఇవ్వగలిగిన సత్తాఉన్నవాడు నాయకుడు అవుతారని, రాజకీయాల్లోకి రావడం గొప్పకాదు కలకాలం నిలబెట్టు కోవడంలోనే ఉంది గొప్పతనం అంతా.అది ప్రజల గుండెలోతుల్లో చిరస్థాయిగా నిలవగలిగే పనులు చేసినప్పుడే సాధ్యపడుతుంది అని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు ని నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.. విషయానికొస్తే పెద్దారవీడు మండలం పోతంపల్లి గ్రామ ప్రజలు నీటి కోసం రోడ్డెక్కిన విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి గంట వ్యవధిలోనే నీటి ట్యాంకర్లను పంపించారు. దీంతో పోతంపల్లి గ్రామ ప్రజలు ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు. అంతేకాదు గ్రామంలో శాశ్వత నీటి పరిష్కారానికి కృషి చేస్తానని గూడూరు ఎరిక్షన్ బాబు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధికి అటవీ శాఖ అనుమతులివ్వండి




అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి10): రాచర్ల మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయ అభివృద్ధికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్పీకర్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయం ఎంతో ప్రాశస్త్యం ఉన్న ఆలయమని, ఇక్కడకు వేలాది మంది భక్తులు వస్తుంటారు అని, ఆలయ ప్రధాన భవనం 22ఐ16 యార్డుల విస్తరణలో ఉన్నదని, అందులోనే దార్మిక ఆచారాలు, పూజా విధానాలు, భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుకోనుచున్నారని, 1897 మార్చి 7 వ తేదీన ప్రచురితమైన గెజిట్ లో ఆలయ ప్రధాన భవనానికి 60ఐ40 యార్డుల స్థలం కేటాయించి ఉన్నారు. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరగటం వలన, భక్తులకు అసౌకర్యంగా ఉన్నదని, ఆలయంలో సౌకర్యాల కల్పనకు, సదరు స్థలానికి కొలతలు వేసి మార్కింగ్ వేయాలని అటవీ శాఖ అధికారులను ఎన్ని మార్లు కోరినను మ్యాప్ లభించలేదని, వాయిదా వేస్తూ వచ్చి ఉన్నారన్నారు. కావున అటవీ శాఖ మంత్రి వెంటనే స్పందించి ఎంతో ప్రాసస్తం కలిగిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు చేసుకొనుటకు భక్తులకు సౌకర్యాలు కల్పించుకొనుటకు అటవీశాఖ వారి ద్వారా అనుమతులు ఇప్పించాలని కోరారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి10):ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా యోగి ప్రబోధానంద యోగ పీఠం స్థాపించిన శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించిన 100 ఆధ్యాత్మిక రచనలను "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" దొనకొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం మండలం లోని చిన్నరాయుడుపల్లి , చిన్నకోలుకుల, పెద్దకొలుకుల , గంజివాని పల్లె గ్రామాల్లో ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రచారం చేయడం జరిగింది ఫాల్గుణ పౌర్ణమి, హెూలీ పూర్ణిమ పండుగ పై అవగాహన కల్పించడం జరిగింది.
ఈ సందర్భంగా ఫాల్గుణ మాసం పౌర్ణమి విశిష్టతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- దొనకొండ కమిటీ, అద్యక్షులు, సభ్యులు టి.ఏడుకొండలు, ఏ.చెన్నకేశవులు ,ఏ.బాల రంగయ్య టి.ఆదిలక్ష్మి , ఏ.సుబ్బులు,జి.సరస్వతి ,జి.సుబ్బమ్మ , టీ.కొండమ్మ లు పాల్గొన్నారు.



## నీడ్ ఎన్ డీడ్ సంస్థ ఆధ్వర్యంలో భోజనం పంపిణీ కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి10): పట్టణంలోని కంభం సెంటర్ లో అనేక మంది పేద ప్రజలకు మధ్యాహ్నం భోజనం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో నీడ్ ఎన్ డీడ్ అధ్యక్షులు రాజేష్ కుమార్,ఆదిలక్ష్మి, సీఐ పి. సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్సై సైదు బాబు,సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య,రాఘువ, బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేష్ కుమార్ మాట్లాడుతూ భోజనాల కార్యక్రమం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు ముమ్మందు కూడా మరెన్నో చేస్తానని అలాగే ఈరోజు ఈ కార్యక్రమానికి సహకరించిన ట్రాఫిక్ పోలీస్ వారికీ, మున్సిపాలిటీ సిబ్బంది మీరావలి, క్రిష్ణ, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో సిఐ పి సుబ్బారావు చేతుల మీదుగా పేద ప్రజలకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని చేసిన రాజేష్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి ని సన్మానించిన ఆళ్ల కృష్ణారెడ్డి, వనపర్తి మాలతి



అగ్నిన్యూస్,పెద్దారవీడు(మార్చి10):యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ దోర్నాల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి ఎర్రగొండపాలెం వెళుతున్న నేపథ్యంలో హనుమాన్ జంక్షన్ కుంట వద్ద నియోజకవర్గ యూత్అధ్యక్షుడు ఆళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గం అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు వనపర్తి మాలతి, వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు.మా మీద నమ్మకంతో నియోజక వర్గ స్థాయి పదవులు ఇచ్చి ప్రోత్సహించి నందుకు ఎమ్మెల్యే తాటిపర్తి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గములో వైఎస్ఆర్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల ఆదేశాల మేరకు భవిష్యత్తులో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని ఆళ్ల కృష్ణా రెడ్డి, వనపర్తి మాలతి తెలియజేశారు.




## వైసిపి నాయకులు డాక్టర్ కనకదుర్గ ను సన్మానించిన గొబ్బూరు సర్పంచ్ అంగిరేకుల



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి10):వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఇంటిలెక్చువల్ జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ను, ఆమె స్వగృహం నందు పెద్దారవీడు మండలం గోబ్బూరు గ్రామ సర్పంచ్, ఇంటలెక్చువల్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు అంగిరేకుల ఆదినారాయణ ఆయన బృందంతో కలిసి శాలువాతో సత్కరించి, బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇంటలెక్చువల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన అంగిరేకుల ఆదినారాయణ కు డాక్టర్ కనకదుర్గ శుభాకాంక్షలు తెలిపారు.

## రాయచోటి ఘటనను నిరసిస్తూ హిందూ సంఘాల ప్రదర్శన




అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 10): రాయచోటిలో శ్రీ వీరభద్ర స్వామి వారి ఊరేగింపు పై కొందరు ముస్లిం దుండగులు దాడి చేయడాన్ని నిరసిస్తూ మార్కాపురంలో హిందూ సంఘాలు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించాయి. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి చిన్న వీరా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా హిందువులపై ఇలా దాడులుజరగడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. గత ప్రభుత్వంలో జరిగిన దాడులను గుర్తు చేస్తూఅదే పరంపర కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, అధికారులుఇలాంటి దాడులకు పాల్పడే ముష్కరుల పై కఠిన వైఖరి అవలంబించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు కృష్ణారావు శాసనాల సరోజిని తదితరులు మాట్లాడుతూ హిందూ దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారి పైన హిందువుల ఊరేగింపులపై దాడులు చేసే వారిపైన తీవ్రమైన చర్యలు తీసుకొని హిందూ సాంప్రదాయాలకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవిశెట్టి చంద్రశేఖర్, మద్దెల లక్ష్మి, ప్రవీణ్ ,వాసవి ప్రియ, హిందూ చైతన్య వేదిక నాయకులు చంద్ర, వాసు, శ్రీధర్ సుబ్బు, ఆరెస్సెస్ నాయకులు, పలు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఈనెల 14 న ఛలో పిఠాపురం





– వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జనసేన

అగ్ని న్యూస్, మార్చి 10): ఈ నెల 14 వ తేదీ న నిర్వహించే చలో పిఠాపురం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులతో కలిసి చలో పిఠాపురం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఈ 12 వ ఆవిర్భావ కార్యక్రమాన్ని మార్కాపురం నియోజకవర్గ జన సైనికులు, వీర మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అంతేకాకుండా సభ ప్రాంగణంలో డొక్కా సీతమ్మ పేరు మీదుగా ఉచిత భోజన కార్యక్రమాన్ని, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి మార్కాపురం నియోజకవర్గంలో ఉన్న జన సైనికులు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు గా ఉండి సభకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రతి ఒక్కరు ఎవరు చేయవలసిన పనులు వారు చక్కగా నిర్వహించి ఈ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా జన సైనికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహా రావు, అల్లూరు పోలేరమ్మ ధర్మకర్త మట్టం శ్రీను, మార్కాపురం జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి బెల్లంకొండ రామకృష్ణ, బెల్లంకొండ గోపి, గుండెబొమ్ము శ్రీను, పగడాల ఆదినారాయణ, ఐతా సుబ్బిశెట్టి, విజయరావు రంగారావు, ఈర్నపాటి సుబ్బారావు, కంభం వెంకట రమణరావు, శివ సింగ్, ఎలిశెట్టి భరత్, షఫీ, భూషణ్, వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, బొందిలి బాలబాయి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పేరు తో ప్రజలను వంచించిన కూటమి ప్రభుత్వం

**మొదటి పేజి తరువాయి**

యువత పోరు పోస్టర్ ను గిద్దలూరు మాజి ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇన్చార్జి, అన్నా రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నా రాంబాబు మాట్లాడుతూ మార్చి 12న యువత పోరు కార్యక్రమం నిర్వహించనున్నామని యువత మంచి భవిష్యత్ కోసం వారు ఉన్నత చదువులు చదివేలా వైఎస్ రాజశేఖర్ రెడ్డి తోపాటు మాజీ సిఎం జగన్ ప్రోత్సాహకాలు కల్పించారని, కాని ప్రస్తుతప్రభుత్వం యువతపై నిర్లక్ష్యం వహించి పేదప్రజలకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్ మెంట్, వసతి దీవెనలు కల్పించడంలేదన్నారు. వైఎస్ హయాం నుండిఏపీలో 12 మెడికల్ కాలేజీలుతెస్తే ప్రస్తుత ప్రభుత్వం అటువంటి వి ఏమి అవసరం లేదని కేంద్రానికి లేఖరాశారని, రాష్ట్రంలో డాక్టర్ల అవసరం ఉంది కాబట్టి మెడికల్ విద్యార్థులను కాపాడాలని కోరుతున్నామని ఆయన తెలిపారు. ఎన్నికల కు ముందు చంద్రబాబు చేసిన వాగ్ధానం మేరకు నిరుద్యోగులకు కల్పిస్తామన్న 3వేల బృతి ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. మా నాయకుడు జగన్ హయాంలో అప్పులు చేస్తే శ్రీలంక గా మారుతుందని అన్నారుని,కానీ ఇప్పుడు అదే చంద్రబాబు 10నెలల కాలంలోనే లక్షకోట్లు అప్పు చేశారని, ఈ లక్షకోట్లు ఎమయ్యాయి ఎవరి జోబుల్లోకి వెల్లాయో వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టును ప్రారంబించింది వైఎస్సార్ అని పూర్తి చేసింది మేమే అని తరువాత నీల్లు ఇచ్చేదిమేమే అని తెలిపారు. కేవలం టీడీపీ కార్యకర్తలకు,నాయకులకు మాత్రమే పనిచేయమని చంద్రబాబు చెప్పడం వల్ల ఆయన అసలైన నైజం బయటపడిందని, అదే వైఎస్సార్, జగన్ హయాంలో కులం,మతం,పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలలోకాని పనులలోకాని అవకాశాలుకల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇస్మాయిల్ , నాయకులు మీర్జా షంషీరల్లీ బేగ్, వెన్న హనుమాన్ రెడ్డి, సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, కంది ప్రమీల రెడ్డి, అంజమ్మ శ్రీనివాస్ తదితర నాయకులు ఉన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)